

2 లో..

**ఎం ఎల్ హెచ్ పి ,సరితకు షోకేజీ నోటీసు**


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 25 డిసెంబర్ 2025 పేజీలు : 14


### యాదాద్రి లో వైకుంఠ ఏకాదశి

## మహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

**యాదగిరిగుట్ట డిసెంబర్24(ప్రజా జ్యోతి)**

:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవోపేతముగా నిర్వహింపబడు వైకుంఠ ఏకాదశి మహోత్సవములు, అధ్యయనోత్సవములలో భాగంగా ఈ డిసెంబర్ 30వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశికి విచ్చేసి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని దేవస్థాన ఈఓ ఎస్ వెంకటరావు ఆహ్వాన పత్రికను అందజేశారు. దేవస్థాన ప్రధానార్చకులు,అర్చకులు వేద పండితులు శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు ముఖ్యమంత్రికి అందజేసి ఆశీరవ్వదించారు. వైకుంఠ ఏకాదశి రోజు యాదగిరిగుట్ట స్వామివారి దేవస్థానంలో భక్తుల కోసం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈఓ వెంకట్రావు తెలిపారు.



### ఇందిరమ్మ ఇండ్ల

# పనులు పరిశీలన

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ఆలేరు డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయి ఎన్ని ఇండ్లు పూర్తయ్యాయి ఎన్ని ఇండ్లు ఫైనల్ దశలో ఉన్నాయి అని అడిగి అధికారులను తెలుసుకున్నారు. ఎన్ని ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తయ్యాయి గ్రామంలో కొత్తగా పాలకవర్గాలు ఏర్పాటు అయ్యాయి కాబట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని రోజుకు ఒక వార్డులో పూర్తి పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. మురుగు కాలువలు శుభ్రంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ఇటిక ఇసుక తక్కువ ధరకు ఇప్పించలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, గ్రామ సర్పంచ్ సిరిమతి రేణుక నరసయ్య,పంచాయతీ కార్యదర్శి సర్వర్ నాయక్, ఉట్కూరు సురేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



### రైతులుగా మారిన

## విద్యార్థులు

**కోదాడ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ పరిధిలోని రామ్మూర్తి నగర్, శ్రీమన్నారాయణ కాలనీల్లో గల స్మార్ట్ పాఠశాలల్లో బుధవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రైతుల వేషధారణతో అలరించారు. విద్యార్థులకు రైతుల సమస్యలను ఉపాధ్యాయులు వివరించారు. పంట సాగు ఏ విధంగా చేయాలనే అంశాలపై ప్రధానోపాధ్యాయుడు ప్రసన్నకుమార్ విద్యార్థులకు వివరించాడు. దేశాన్ని, రైతులను గౌరవించాలని సూచించారు మస్రా, సైనా, శిరీష, లహరి తదితరులు పాల్గొన్నారు.




10




**విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలి**

### అర్హత ఉన్న దివ్యాంగులందరికీ

## బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్‌ను అందిస్తాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



2 లో..

# అర్హత ఉన్న దివ్యాంగులందరికీ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ ను అందిస్తాం

## దివ్యాంగులకు ఇచ్చిన బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీ లో దివ్యాంగులకై ఏర్పాటు చేసిన బ్యాటరీ మోటార్ సైకిళ్ల పంపిణీ

**నల్గొండ డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లాలో అర్హత ఉన్న దివ్యాంగులందరికీ దశలవారీగా బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ ను అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం ఈసీఐఎల్ సహకారంతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీ లో దివ్యాంగులకై ఏర్పాటు చేసిన బ్యాటరీ మోటార్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజావాణి, ఇతర సమయాలలో జిల్లాలో అనేకమంది దివ్యాంగులు తమకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ కావాలని కోరిన కోరిక మేరకు ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి మొదటి విడతన జిల్లాలోని 105 మంది దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మోటార్ సైకిల్ ఇప్పిస్తున్నామని, ముందుగా బుధవారం 50 మందికి వీటిని పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. దివ్యాంగులకు ఇచ్చిన బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. బ్యాటరీతో నడిచే సైకిల్లను దివ్యాంగులకు ఇవ్వడం ద్వారా వారు ఇంకా ఆర్థికంగా పైకి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో వీటిని ఇప్పించడం జరిగిందని తెలిపారు. తాను జిల్లా కలెక్టర్గా వచ్చిన అనంతరం జిల్లాలో దివ్యాంగుల సర్వే నిర్వహించడం జరిగిందని, ఆ సర్వేలో జిల్లాలో సుమారు 55, 000 మంది దివ్యాంగులు ఉన్నట్లు తెలిసిందని, అందులో ఎంతో మందికి వివిధ రకాల దివ్యంగ పరికరాలు అవసరం ఉన్నట్లు గుర్తించామని, ముందుగా సుమారు 70 నుండి 80 లక్షల రూపాయల విలువచేసే బ్యాటరితో నడిచే మోటార్ సైకిళ్లు ఇప్పిస్తున్నామని, ఇందుకు ఆమె ఈసీఐఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈసీఐఎల్ నల్గొండ జిల్లాకు మరింత సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో బాలికలకు సంబంధించి టాయిలెట్లు, రక్తహీనత నివారణ , పౌష్టికాహారం, తదిత అంశాలలో సహకారం అందించాలని, ఇందుకుగాను ముందే ప్రతిపాదనలను సమర్పించడం జరుగుతుందని, నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లా అని, గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్న జిల్లా అని తెలిపారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ లాగానే కృత్రిమ అవయవాలు అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నామని, సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత ఆలింకో కు, ఈసీఐఎల్ కు సమర్పిస్తామని, ఈ విషయంలో సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈసీఐఎల్ సిఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ లాంటి జిల్లాకు తమ సంస్థ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థ చంద్రయాన్ తో పాటు, న్యూక్లియర్ పవర్ తయారీ వంటి అంశాలలో చేస్తున్నదని, సిఎస్ఆర్ నిధుల కింద సామాజిక కార్యక్రమాల్లో భాగంగా నల్గొండ జిల్లాలోని దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు సహకారం అందించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చర్య మేరకు మూడు చక్రాల సైకిళ్లు అందించినట్లు వెల్లడించారు. ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కృష్ణ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుబాబు, అలింకో డీజీఎం సందేశ్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఈసీఐఎల్ సిఎండి అనురాగ్ కుమార్ లు వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ సాంబమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ కళ్యాణ్, అలింకో నుండి డాక్టర్ రవిశంకర్, సునీల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.







# ఎం ఎల్ హెచ్ పి ,సరితకు షోకేజీ నోటీసు

## పల్లెదవ గాన ఆకస్మికతనికి చేసిన జిల్లా కలెక్టర్

**ఆలేరు డిసెంబర్ 24( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె దావకాన తాళం వేసి ఉండడంతో అక్కడ పని చేసే ఎంఎల్ హెచ్ పి సరిత లేకపోవడంతో ఫోన్ చేసినా స్పందించకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి వారికి షోకేజీ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలేరు మండలంలో పల్లె దావకానలు పనిచేసే ఎం ఎల్ హెచ్ పి లు సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు వచ్చి 2 గంటలకే వెళ్లిపోవడం తో దావకానకు వచ్చే రోగులను పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వైద్య జిల్లా అధికారి కి షోకేస్ నోటీసు జారీ చేశారు. దావకానకు సమయానికి రాకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రజలకు సరైన వైద్యం అందించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రాఘవపురం గ్రామమే కాకుండా మిగతా గ్రామాలను కూడా తొందరలోనే ఆకస్మిక తనిఖీ చేసి వారికి కూడా షోకేజీ నోటీసులు జారీచేస్తామన్నారు. వీరి పై అధికారి మెడికల్ ఆఫీసర్ సరైన రీతిలో పనిచేసి చూపించాలన్నారు. లేకుంటే వారికి కూడా షోకేజీ నోటీసులు జారీ చేస్తామన్నారు. దావకాలలో మందులు సరిగా లేకపోవడం పై మండిపడ్డారు. జీతాలు సరిగ్గా తీసుకొని పని చేయకపోవడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఆలేరు మండలంలో డిఎంహెచ్వో ఎప్పటికప్పుడు హాస్పటల్లో పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బీబీనగర్ గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా:సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్

ప్రజాజ్యోతి డిసెంబర్ 25:బీబీనగర్ మండల కేంద్రంలో ఈరోజు



ప్రజల సౌకర్యార్థం డ్రైనేజీ మరియు సిసి రోడ్డు పనులను స్థానిక నాయకులు, అధికారులు పర్యవేక్షించారు.? గ్రామంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువల పూడికతీత మరియు విస్తరణ పనులను జేసీబీ యంత్రంతో ప్రారంభించారు. పనులు నాణ్యతతో జరగాలని, నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని స్థానిక నాయకులు కాంట్రాక్టర్లకు సూచించారు.?ప్రజల హర్షం, ఏళ్ల తరబడి నెలకొన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుండటంతో స్థానిక మహిళలు మరియు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు ఆకుల రాజాలక్ష్మి రవీందర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కమలాకర్ కుటుంబ సభ్యులకు రూ. 2,67,000 అందజేత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):తమతోపాటు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి రోడ్డు ప్రమాదంలో చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు.వివరాల ప్రకారం నాగారం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ శీలం కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా 2009 బ్యాచ్ కు చెందిన మిత్రులు తోటి మిత్రుల నుండి రూ. 2,67,000/- మొత్తాన్ని కలెక్ట్ చేసి కమలాకర్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమం లో 2009 బ్యాచ్ కానిస్టేబుల్లు జె శ్రీకాంత్, టీ నరేష్, కె సైదులు, సీహెచ్ దుర్గాప్రసాద్, జోసెఫ్, మధుకర్, రవి, జానిమియా తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానంతో నలుగురికి చూపు

### నేత్రదానంతో వెలుగులు నింపుదాం
### స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రదానం

**కోదాడ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి చెందిన బందారు రాంబాయమ్మ మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం నలుగురి



జీవితాల్లో వెలుగులు నింపింది. బుధవారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాంబాయమ్మ నేత్రాలను దానం చేశారు. కుమారుడు హరిప్రసాద్, భర్త రంగారావు ఈ గొప్ప నిర్ణయం తీసుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. ట్రస్ట్ ప్రతినిధి ప్రవీణ్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇది తమ ట్రస్ట్ ద్వారా జరిగిన 110వ నేత్రదానమని, వీటిని ఖమ్మం నేత్రనిధికి అందజేశామని తెలిపారు. పుట్టెడు దుఃఖంలోనూ సేవా దృక్పథాన్ని చాటిన కుటుంబాన్ని ఆర్యవైశ్య పెద్దలు, ట్రస్ట్ సభ్యులు ఘనంగా అభినందించారు. కంటి చూపు లేని వారికి చూపును అందించేందుకు అపోహలు వీడి నేత్రదానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు ఓరుగంటి కిట్టు, యాదా సుధాకర్, పోలిశెట్టి బ్రాహ్మం, రవి కుమార్, గుడుగుంట్ల సాయి, పాల్గొన్నారు.

## బిజెపి వార్డు మెంబర్ కు సన్మానం

**ఆలేరు డిసెంబర్ 24( ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థి వార్డు మెంబర్గా గడ్డమీద వెంకటేష్ గెలుపొందడంతో బుధవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి పూలదండ వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మద్దెల కుమార్, నాయకులు బుగ్గ దయాకర్, సుదగాని రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## జీనియస్ పాట శాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**భువనగిరి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి)**

పట్టణంలోని స్థానిక జీనియస్ హైస్కూల్లో బుధవారము సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా విద్యార్థులు నృత్యాలు నాటకాలు ప్రదర్శించారు ప్రత్యేకంగా శాంతా క్లాజ్ వేషధారణ విద్యార్థుల్లో ఎంతగానో ఆకట్టుకుంది కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి స్వర్ణలత కేక్ కట్ చేసి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఏవో జి రవి ఉపాధ్యాయులు పిఈటి లు కే శ్రీకాంత్,ఎం రమేష్,కె కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యలో అంతరాలు తొలగించేందుకు కవులు రచయితలు సమాజాన్ని చైతన్య పరచాలి

### విద్య లో అంతరాలకు పాలకుల విధానాలే కారణం
### ప్రభుత్వ విద్యారంగం బలోపేతం తోనే విద్యలో అంతరాలు తగ్గుతాయి
### సమాజానికి నాణ్యమైన విద్య, వైద్యం కోసం పౌర స్పందన వేదిక పోరాటం
### మాజీ ఎమ్మెల్సీ, పౌర స్పందన వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి

**కోదాడ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**





సమాజంలో విద్యలో అంతరాలు తొలగించేందుకు కవులు రచయితలు సాహితీవేత్తలు తమ రచనలు కవితల ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని పౌర స్పందన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు బుధవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆవరణలో పౌర స్పందన వేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం లో ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. విద్య లోని అంతరాలకు పాలకుల విధానాలే కారణమన్నారు. విద్యలో అంతరాల తోనే సమాజంలో సామాజిక ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగం రోజు రోజుకి ఆదరణ తగ్గిపోవడం వల్లే విద్యలో అంతరాలు పెరుగుతున్నాయి అన్నారు. పుట్టగొడుగుల ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆవిర్భావం జరగడం మూలంగానే ప్రభుత్వ విద్యా రంగం ఆదరణ కోల్పోయిందన్నారు. ఈ విద్యా సంస్థల పై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం మూలంగా విద్యారంగంలో అంతరాలు పెరుగుతున్నాయన్నారు.రాజ్యాంగం ప్రకారం సమాజానికి నాణ్యమైన విద్య వైద్యం ప్రభుత్వ బాధ్యత అని పౌర స్పందన వేదిక రాష్ట్రవ్యాప్తంగా సమాజానికి ఉచిత విద్య ఉచిత వైద్యం కోసం పోరాడుతుందన్నారు పౌర స్పందన వేదిక చేస్తున్న ఈ పోరాటానికి కవులు రచయితలు సాహితీవేత్తలు మేధావులు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కవుల, రచయితల కవితలను, పుస్తక రూపంలో, గాయకుల పాటలను సీడీ లు రూపం తెచ్చి సోషల్ మీడియా ద్వారా సమాజానికి అందిస్తున్నట్లు తెలిపారు కాగా సుమారు 60 మంది కవులు తమ కవితలను చదివి వినిపించారు పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె ఏ మంగ , పౌర స్పందన వేదిక కోదాడ డివిజన్ అధ్యక్షులు రమణ జిల్లా కార్యదర్శి బొగ్గరపు రామ్మూర్తి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు హుజూర్నగర్ పౌర స్పందన వేదిక అధ్యక్షులు ఆంజనేయులు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, శ్రీ శ్రీ సాహితీ అకాడమీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరా చారి, డి, శ్రీనివాస చారి, ఖాజా మియా కోదాడ హుజూర్నగర్, సూర్యాపేట నుండి తరలివచ్చిన పలువురు కవులు రచయితలు ఉన్నారు.

## నూతన వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్రెడ్డి

నార్కట్ పల్లి డిసెంబర్ 24( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని చిన్న నారాయణపురం గ్రామంలో బుధవారం గ్రామ ఉప సర్పంచ్ గా ఊదరి లింగస్వామి, వార్డు సభ్యులుగా వంగూరు నాగేష్, గుండెబోయిన సునీత, కొత్త రేణుక, గుండెబోయిన సామ్రాజ్యం లను మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేగట్టె మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్ల పాలనలో మా బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే మళ్లీ 2025 లో బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించింది. గతంలో మాజీ సర్పంచ్ గా ఉన్న కొత్త నరసింహ యాదవ్ ప్రవేశపెట్టిన సీసీ రోడ్లు గాని, స్కూల్ ప్రహరీ గోడ, మురికి కాల్వ పనులు, త్రాగునీటి సమస్య లేకుండా మా ప్రభుత్వంలోని జరిగిందన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీని గెలిచిన కానీ అధికారుల తప్పిదం వల్ల జరిగిన కోర్టులోనే తేల్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమేష్ కుమార్, ఎంపీ ఓ సుధాకర్, మాజీ సర్పంచ్ కొత్త నరసింహ, జంగిలి మల్లేష్ యాదవ్, యానాల శ్రీనివాసరెడ్డి, కొత్త సురేష్ పాల్గొన్నారు.



## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో యూరియా బస్తా పై రూ.14 అధిక వసూలు

**నాంపల్లి, డిసెంబర్,24(ప్రజా జ్యోతి):**

మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి ప్రశాంత్ బుధవారం తన వరి పొలానికి కావలసిన యూరియాను మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద తొమ్మిది బస్తాలు కొనుగోలు చేశారు. ఒక యూరియా బస్తా పై అగ్రోస్ రైతు సేవా కేంద్రం రూ.14 అధికంగా వసూలు చేశారని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బందారు శివకు ఫిర్యాదు చేశారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఖరీదు ప్రకారం యూరియా బస్తా ఖరీదు రూ. 266 బిల్లుపై వేసి ఇచ్చారు. కానీ షాప్ యజమాని ఒక్క యూరియా బస్తా పై రూ.14 అధికంగా చొప్పున 280 మొత్తం రూ. 2520 వసూలు చేస్తున్నారని, షాపు యజమానిని అధికంగా ఎందుకు తీసుకుంటున్నారని అడిగితే హమాలీ కూలి అని చెప్తున్నట్లు చెప్పారు.కానీ బస్తాలను ఆటో డ్రైవర్ ఆటోలు వేసుకున్నారని, కూలీలు బస్తాలను ఆటోలో వేయలేదని రైతు ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతుల వద్ద అధిక రేట్లు వసూలు చేస్తున్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం పై తగు చర్యలు తీసుకోవాలని ఏవో కు వెల్లడించారు.

# సమర్థవంతమైన పాలనను అందించాలి....

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట,డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**

ప్రజల చేత ఎన్నుకోబడిన నూతన సర్పంచ్లు సమర్థవంతమైన పాలనను అందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నాడు జనం పెల్లి గ్రామ పంచాయతీ





సర్పంచ్ బండ సరోజ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని తనవంతుగా గ్రామానికి అధిక నిధులు మంజూరు చేస్తానని, ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తప్పక నెరవేరుస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఆదర్శవంత గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేమవరపు సుధీర్ బాబు, పొచబోయిన మల్లేశం పాల్గొన్నారు.

# ఎంజి యూనివర్సిటీ ముందు బస్సు ఆపాలని వినతి



నార్కట్ పల్లి, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి ): మహాత్మ గాంధీయూనివర్సిటీ ముందు అన్ని రకాల సర్వీస్ బస్సులను ఆపాలని ఆర్ ఎం కి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన ఆర్ఎం జాన్ రెడ్డి అన్ని రకాల బస్సు సర్వీసులను ఆపే విధంగా చూడాలనిఆర్టీసీ సీఐ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కార్యదర్శి ,గోవర్ధన్ పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ కీలకం: డా. శ్రీధర్ రెడ్డి

**చౌటుప్పల్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే పశుపోషకుల ఆర్థిక స్థితి బలపడుతుందని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. శ్రీధర్ రెడ్డి బుధవారం దండు మల్కాపురం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం దేవలమ్మ నాగారం గ్రామంలో సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి పశువులకు మందులు వేసి పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి పశుపోషకుడు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.



నట్టల వల్ల పశువుల బరువు తగ్గడం, వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, సమయానుకూలంగా మందులు వేయడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి అనుఫ్ రెడ్డి, వార్డు మెంబర్లు పాక రాము, దోనూరు కిరణ్ రెడ్డి, సుంకరి శీను గ్రామస్తులు రసాల నాగరాజు, జెనగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ ప్రమాణస్వీకారం

**గరిడేపల్లి, డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):**



గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ గా కందుల కృష్ణారెడ్డి వారితో పాటు వార్డ్ మెంబెర్స్ అమరవరపు నవీన్,అనంత సరిత, గుణగంటి వెంకటమ్మ,యాతం అన్నపూర్ణ,అవిరబోయిన సతీష్, అమరవరపు నరేష్,బోల్లగాని వెంకన్న,అమరవరపు విమలమ్మ లు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తన వంతు కృషిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచులకు సన్మానం

చింతలపాలెం డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులతో బుధవారం సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి. రామచందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఎన్. భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని 16 గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ కప్ విజేత కరుణాకర్ టీం

మిర్యాలగూడ, డిసెంబర్ 24,( ప్రజాజ్యోతి ): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి యేట ఆనవాయితీగా నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ కప్ -2025 విజేతగా కోడి రెక్క కరుణాకర్ అండ్ టీం నిలిచింది. పట్టణంలోని క్లియో క్రికెట్ స్టేడియం లో బుధవారం జరిగిన ఫైనల్ పోరులో 10 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ కోడి రెక్క కరుణాకర్, కే నాగరాజు, రామ్, కార్తీక్, శ్యామ్, వినయ్, మనోజ్, ప్రశాంత్, నాని, జాన్, కళ్యాణ్ లను పలువురు అభినందించారు.



# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

చౌటుప్పల్, డిసెంబర్ 24 ( ప్రజా జ్యోతి ): ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీస్తు జన్మవృత్తాంతాన్ని నాటక రూపంలో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. దేవదూతల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శాంతాక్లాజ్ వేషంలో వచ్చిన విద్యార్థి చిన్నారులకు బహుమతులు అందజేసి ఉత్సాహాన్ని నింపాడు. పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్ ఎస్. లక్ష్మి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ సంస్కృతి గొప్పతనమని, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలే క్రిస్మస్ పండుగ సారమని పేర్కొన్నారు



# జనవరి 25నుండి జరిగే ఐద్వ 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి**



**మిర్యాలగూడ, డిసెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

హైదరాబాద్‌లో జనవరి 25 నుంచి 28 వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు ఘనంగా నిర్వహించబనున్నాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి తెలిపారు.బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశ నలుమూలల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు నాలుగు రోజులు జరిగే జాతీయ మహాసభలకు హాజరవుతున్నారన్నారు. మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై విస్తృత చర్చ జరగనుందని, భవిష్యత్ మహిళా ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే కార్యాచరణ రూపుదిద్దు కోనుందన్నారు.ఐద్వా సంస్థ మహిళల సమాన హక్కులు, విద్య, బాల్యవివాహాల నిషేధం, ఆస్తి హక్కు, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపీసీ 498ఎ సెక్షన్, కేంద్ర%-%రాష్ట్ర మహిళా కమిషన్లు, గృహహింస నిరోధక చట్టం, పనిచోట్ల లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు వంటి అనేక కీలక హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేసి సాధించిందని ప్రభావతి గుర్తు చేశారు.జిల్లాలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఐద్వా చేపట్టిన ఉద్యమాల వల్ల ఆ నిర్ణయాన్ని నిలువరిం చడంతో పాటు అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.భవిష్యత్తులో చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లును సాధించేందుకు సుదీర్ఘ పోరాటాలుకొనసాగిస్తూనే, అధికారంలో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించే ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో, మహిళలపై జరుగుతున్న అణచివేతను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మహాసభలకు వేలాదిగా మహిళలు, ప్రజలు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన, వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ, వన్ టౌన్ అధ్యక్షురాలు కొంపెల్లి కౌసల్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):

కోదాడ జోనల్ ఇన్చార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్నేహలత మాట్లాడుతూ ప్రతి మతం మంచిని బోధిస్తుందని అన్నారు. ఏ గ్రంథమైనా మంచిని



పెంపొందించాలని తెలియజేస్తుంది అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు దాన గుణాన్ని కలిగి ఉండాలని,అందరికీ మంచి జరగాలని బోధిస్తుంది. కష్టాలలో ఆదుకునే ప్రతి మనిషి దేవునితో సమానం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విషయాల పట్ల అవగాహన కలిగించటం ఎంతో అవసరం అన్నారు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను నైతిక విలువలను అలవాటు చేయటం ఎంతో అవసరం అన్నారు. ఏసుక్రీస్తు జననం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం నాదైనా.. మీ అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**4కోట్ల తో పందిర్ల పల్లి చెరువు ను మరో ట్యాంక్ బాండ్ చేద్దాం**

**చిన్న చెరువు రీసైకిల్ చేసేందుకు పలు సంస్థలతో చర్చిస్తున్నాం**

**ట్రాఫిక్ నియంత్రణ కోసం తాళ్లగడ్డ నుండి హౌసింగ్ బోర్డ్ కు నూతన రోడ్డు నిర్మాణం**

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలిన**

**మిర్యాలగూడ, డిసెంబర్ 24,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే మహత్తర సంకల్పం నాదైనా, అధికారులు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది సహకరిస్తేనే అది సాధ్యమవుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. బుధవారం పారిశుద్ధ్య మరియు నీటి సరఫరా సిబ్బందికి కిట్లను పంపిణీ చేశారు. జివిపి పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాట్ల కై జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పారిశుధ్యం, ప్రజల ఆరోగ్యం మున్సిపల్ కార్మికులు మరియు సిబ్బంది చేతుల్లోనే ఉందన్నారు.





మున్సిపల్ కార్మికులది ఒక సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పైసాను మిర్యాలగూడ అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టేందుకు, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాను దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నానని, తన సంకల్పానికి అందరి చేతులు సహకారమందిస్తేనే సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధిలో, పారిశుద్ధ్య పరిరక్షణలో, పట్టణ సుందరీకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్మికులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించేందుకు తాను నిత్యం అందుబాటులో ఉండి సహకరిస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రధాన చెరువు అయిన పందిర్లపల్లి చెరువు చుట్టూ నాలుగు కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, గార్డెనింగ్ చేయడం, అత్యంత సుందరంగా తీర్చిదిద్ది పర్యాటక స్థలంగా మార్చేందుకు నిర్ణయించామని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహాలో మిర్యాలగూడలో పందిర్లపల్లి చెరువుని అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలోని డ్రైనేజ్ వాటర్ అంతా చేరుకునే చిన్న చెరువు నీటిని రీసైక్లింగ్ చేసి పరిశుభ్రం చేసేందుకు, చెరువు పూడిక తీసి అభివృద్ధి చేసేందుకు పలు సంస్థలతో చర్చిస్తున్నామన్నారు. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందన్నారు. పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ ను నియంత్రించేందుకు టాకా రోడ్డు, చర్చి రోడ్డు వెడల్పు చేసేందుకు కృషి చేస్తున్నామని వీటితోపాటు తాళ్లగడ్డ నుండి హౌసింగ్ బోర్డ్ అద్దంకి -నార్కట్పల్లి రహదారికి అనుసంధానం చేస్తూ నూతనంగా రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అధికారులతో కలిసి ఆయా పనులను ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిశీలించారు. మిర్యాలగూడ రూపు రేఖలను మార్చి అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు జరుగుతున్న కృషికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, డి ఈ వెంకన్న, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో వీరమరణం

## శీలం కమలాకర్ కుటుంబానికి 2009 బ్యాచ్ మిత్రుల అండ

**కోదాడ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

గుడిబండ గ్రామానికి చెందిన 2009 బ్యాచ్ పీసీ శీలం కమలాకర్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విషయం అందరినీ కలచివేసింది. తమతో కలిసి సేవలందించిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో 2009 బ్యాచ్‌మేట్స్ ముందుకు వచ్చారు. ఈ క్రమంలో 2009 బ్యాచ్ మిత్రులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం రూ. 2,67,000/- (రెండు లక్షల అరవై ఏడు వేల రూపాయలు)ను కమలాకర్ కుటుంబానికి ఆర్థిక భరోసాగా అందజేశారు. బుధవారం కమలాకర్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్యాచ్‌మేట్స్ మాట్లాడుతూ%ొ% విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన కమలాకర్ సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సహాయం కుటుంబానికి కొంతైనా ధైర్యాన్ని ఇచ్చిందని స్థానికులు తెలిపారు. స్నేహం, సేవాభావం అంటే ఏమిటో



చాటిచెప్పిన 2009 బ్యాచ్‌మేట్స్ చర్యను గ్రామస్తులు, సహచరులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జై శ్రీకాంత్, టి నరేష్, కే సైదులు, శేషు దుర్గాప్రసాద్, జోసఫ్ మధుకర్, రవి ,షేక్ జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ కలిసి కట్టుగా పని చేయాలి

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి..

### రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

### పార్టీలో వర్గ విభేదాలు లేవు..

### డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య..

**నూతనకల్.. డిసెంబర్ 24 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా సమన్వయ లోపంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని, సమన్వయ లోపంతోనే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొందరు అభ్యర్థులు ఓటమి చెందారని అన్నారు. వచ్చే ఎన్నికలలో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సమన్వయంతో ముందుకెళ్లి పార్టీకి జరిగిన నష్టాన్ని నివారించాలని సూచించారు. త్వరలో రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వర్గ విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే మాజీమంత్రి ఆర్డిఆర్ కు ఘన నివాళి అని అన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన తనను గుర్తించి అధిష్టానం డిసిసి అధ్యక్ష పదవి ఇచ్చిందని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. మాజీ డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఏఐసీసీ సభ్యులు రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి లకి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులను డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా గుడిపాటి నరసయ్యను నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, గుగులోత్ కృష్ణ నాయక్, దరిపెల్లి వీరన్న, కట్ట మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, బంటు బద్రి, భూరెడ్డి సంజీవరెడ్డి, నకిరేకంటి వెంకన్న, కాటేపల్లి దేవకుమార్, అనంతల శీను, బండారు లింగారెడ్డి, బత్తుల నాగమల్లు, చురకంటి చంద్రారెడ్డి, ఉప్పుల పాపయ్య, బాణాల సుదర్శన్ రెడ్డి, బండపల్లి సాగర్, బద్దం ప్రశాంత్ రెడ్డి, మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యల పరిష్కారానికి కృషి



**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 24, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. బుధవారం వార్డు సభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలన్నింటినీ పరిశీలించారు. రోగులకు సరియైన మరుగుదొడ్లు మంచినీటి వాడకం నీటి సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత సరిగ్గా లేవని గుర్తించారు. వీటన్నింటినీ మరమ్మత్తులు చేసి రోగులకు సౌకర్యవంతంగా చేయడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సరియైన మందులు వసతులు కల్పించి వైద్య సేవలు అందే విధంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సురపల్లి వెంకటేశం, పట్నం బాలకృష్ణ, బల్గురి శివకుమార్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, నాయకులు ఉప్పల నాగరాజు, కొండా నవీన్, గునిగంటి రాజు, ఎండి యూసుఫ్, ఇడం సాయి, మీసం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

**నూతన సర్పంచ్ నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల**

**తుంగతుర్తి, డిసెంబర్ 24,(ప్రజా జ్యోతి):**

గ్రామ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు యమ గాని బిక్షం నూతన సర్పంచ్ కి సూచించారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రజల విశ్వాసంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య ను కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యామగాని బిక్షం మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి దిశగా సర్పంచ్ తీసుకునే ప్రతి మంచి నిర్ణయానికి పార్టీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. నూతన సర్పంచ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు మూరగుండ్ల వీరయ్య, వేల్పుల మహేష్, గుండ్ల శేఖర్, తండు శ్రీను పాల్గొన్నారు.



# నందికొండ మున్సిపల్ కార్మికులు కమిషనర్ కు వినతి

## కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు లేవు

### జీతాల్లేక పస్తులుండాల్సి వస్తోందని కార్మికుల ఆవేదన



**నాగార్జునసాగర్ డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది,ఊరంతటినీ శుభ్రం చేసే చేతులకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవ డంతో వారి జీవితాలు అంధకారంలో ఉన్నాయి,తమ న్యాయమైన వేతనాల కోసం బుధవారం నాగార్జునసాగర్ నందికొండ కార్మికులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా న్యాయపరంగా రావాల్సిన 5 నెలల జీతాలు తమకు ఇప్పించాలని కమిషనర్ కు తెలిపారు,ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పట్టణానికి వెన్నెముక వంటి వారు వారి శ్రమను దోచుకోవడం తప్ప,వారి సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం అధికారుల వైఫల్యానికి నిదర్శనం,ఐదు నెలల పాటు జీతం లేకుండా సామాన్య మధ్యతరగతి కుటుంబం బతకడం అసాధ్యం,కానీ కిరాణా కొట్టులో అప్పు పుట్టడం లేదు పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేకపోతున్నాం,కనీసం అనారోగ్యం వస్తే మందులు కొనుక్కోవడానికి కూడా రూపాయి లేక అల్లాడిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి నందికొండ మున్సిపల్ కార్మికుల బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలను త్వరలోనే విడుదల చేయనుందని అన్నారు అందుకు కావలసిన వివరాలను ఇప్పుటి కే ప్రభుత్వానికి వివరాలను పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# అక్షయ డాబాపై దయ్యాల మల్లేష్ బృందం దాడి......

**మేనేజర్, వంట మనిషిలను గాయపరిచి, పలు వస్తువులు ధ్వంసం.....**

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన యజమాని గిరి.....**

**మామూలు ఇవ్వాలని మందు తాగేందుకు అనుమతించాలని మల్లేష్ దాదాగిరి.....**

రాజాపేట, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రం పరిధిలోని అక్షయ దాబా పై రేణిగుంట గ్రామానికి చెందిన దయ్యాల మల్లేష్ బృందం మంగళవారం రాత్రి దాడి చేసి, వీరంగం సృష్టించారు. బుధవారం రాజపేట పోలీస్ స్టేషన్ లో దయ్యాల మల్లేష్ తో పాటు తన అనుచరులతో గాయాల పాలైన వారు ఫిర్యాదు చేసిన అనంతరం దాబా యజమాని అభినవగిరి మీడియా కు వివరాలు చెప్పారు. దయ్యాల మల్లేష్ అనే వ్యక్తి మంగళవారం రాత్రి దాబా వద్దకు వచ్చి అకారణంగా మేనేజరు, వంట చేసే వ్యక్తులపై రెండు విడతలుగా దాడి చేసి గాయపరిచినట్లు చెప్పారు. ఎంత నచ్చ చెప్పినప్పటికీ అనరాని మాటలు దూషిస్తూ వీరంగం సృష్టించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ధ్వంసం చేసి పూలకుండీ ని పగలగొట్టినట్లు తెలిపారు. చాకుతో బెదిరించడంతోపాటు వంట పాత్రతో గాయపరిచినట్లు 24 గంటలు కనిపిస్తే చంపేస్తానని మల్లేష్ హెచ్చరించినట్లు చెప్పారు. గతంలో కూడా మామూలు ఇవ్వాలని మద్యం తాగేందుకు అనుమతి ఇవ్వాలని బెదిరించి హోటల్ ముందే మూత్రవిసర్జన చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై కేసు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీసులను కోరినట్లు చెప్పారు. గాయపడిన ఇద్దరినీ చికిత్స నిమిత్తం పోలీసులు ఆస్పత్రికి తరలించారు.

# పేరూరు మేజర్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

హాలియా,డిసెంబర్24(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ గుండా ప్రవహించే పేరూరు మేజర్ లో విపరీతంగా గడ్డి,పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో కాలువలో ప్రవహించే నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారింది.దీంతో మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులోకి నీరు చేరడంతో ఆవాసాలు దెబ్బతింటున్నాయి. ఇట్టి సమస్యపై వార్డు ప్రజలు స్థానిక నాయకులు గౌని రాజా రమేష్ యాదవ్ కు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తక్షణమే ఎమ్మెల్యే జై వీర్ స్పందించి జెసిబిని ఏర్పాటు చేసి బుధవారం కాలువలోని వ్యర్థాలు,పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే జై వీర్ రెడ్డికి స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# బూరుగుపల్లి 3వ, వార్డు సభ్యులు చింతల చిన్న నరసయ్య మృతి

రాజాపేట, డిసెంబర్ 24, (ప్రజా జ్యోతి): రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ మూడవ వార్డు సభ్యులు చింతల చిన్న నరసయ్య అనారోగ్యం బారిన పడి బుధవారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు బూరుపల్లిలో జరగగా సర్పంచ్ చింతల సంపత్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు కులస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇరుముడి కట్టుకొని శబరి కి బయలుదేరిన చైర్మన్ పుల్లూరు ఉపేందర్

**రాజాపేట, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎస్వి బిల్డర్స్ డెవలపర్స్ చైర్మన్ శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ ఎండి పుల్లూరు ఉపేందర్ ఇరుముడి



కట్టుకొని శబరికి బయలుదేరారు. 41 రోజుల కఠిన దీక్ష అనంతరం ఆయన ఆలయంలో గురు స్వాములకు ఇరుముడి కట్టుకున్నారు. 41 రోజులపాటు వేలాదిమంది అయ్యప్ప మాల ధారణ భక్తులకు నిత్యం అల్పాహారం అందించారు. 18వ మలా ధారణ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు అంతకుముందు నిర్వహించారు.

# జైన్ పాన్ మహల్ ను సందర్శించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**బబ్బు భాయ్ ఏక్ మీఠ పాన్ ఖిలాదో కల్వకుంట్ల కవిత**

భువనగిరి,డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లో వివిధ కార్యక్రమాలలో హాజరు కావడానికి వచ్చిన మాజీ సీఎం కెసిఆర్ కూతురు.జాగృతి అధ్యక్షురాలు,కల్వకుంట్ల కవిత పట్టణం లోని లింగం హొటల్ పక్కన ఉన్న జైన్ పాన్ మహేల్ వద్ద సరదాగా ఆగి మీఠ స్వీట్ పాన్ తీసుకున్నారు.డబ్బులు ఇవ్వపోగా పాన్ మహేల్ ప్రోప్రైటర్ అహ్మద్ బబ్బు డబ్బులు తీసుకోకుండా స్వీట్ పాన్ ను అందజేశారు.కాసేపు కవిత సరదాగా హిందీ లో మాట్లాడి అందరిని అలరించారు.ఈ సందర్భంగా పాన్ షాప్ ఓనర్ అహ్మద్ బబ్బు మాట్లాడుతూ స్వయానా మాజీ ముఖ్య మంత్రి, కెసిఆర్ కూతురు నా పాన్ షాప్ కు రావడం చాలా సంతోషం గా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో అబ్దుల్ జాఫర్,అసద్ తదితరులు పాల్గొన్నారు.



# నాగారం సర్పంచ్ని సన్మానించిన బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు

**నాగారం డిసెంబర్ 24 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం నూతన సర్పంచ్ గుంటకండ్ల రామచంద్ర రెడ్డి ని బుధవారం సూర్యాపేట జిల్లా బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్ర బోయిన సైదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్ర బోయిన సైదులు మాట్లాడుతూ దేశ చరిత్రలో 95 ఏళ్లకు సర్పంచ్ అయినా వ్యక్తి రామచంద్ర రెడ్డి గారిని కొనియాడారు.



ప్రజలకు సేవ చేయడానికి వయసుతో సంబంధం లేకుండా తన పుట్టిన గ్రామం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు బైరోజు మదనాచారి కక్కిరేణి నాగేంద్రబాబు కిరణ్ కుమార్ ముత్యం నాగేంద్రబాబు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మతసామరస్యానికి ప్రతీకగా కేజీబీవీలో సెమీ క్రిస్మస్ సంబరాలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

మండలంలోని జలాల్‌పూర్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మతసామరసానికి ప్రతీకగా సెమీ%-%క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు శాంతాక్లాస్ వేషధారణలో నిర్వహించిన కార్యక్రమాలు అందరి మనసులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ పి. ఇందిర హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, మతసామరస్యం, స్నేహభావం, పరస్పర గౌరవం వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# క్రీస్తు చూపిన స్ఫూర్తి మార్గంలో ముందుకు వెళుతున్నాం

**అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది**

**- అధికారిక క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**క్రైస్తవులకు క్రిస్మస్ కానుకల పంపిణీ**

మిర్యాలగూడ, డిసెంబర్ 24,( ప్రజాజ్యోతి ): ఏసుక్రీస్తు చూపిన



స్ఫూర్తిదాయకమైన మార్గంలో ప్రయాణిస్తూ, అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ పరంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్స్ పెద్దలకు



బట్టలు పంపిణీ చేశారు. వారి సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్టియన్స్ సోదరి,సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి కరుణ, తోటి మానవాళి పట్ల ప్రేమను పంచాలి అని ఏసుప్రభు ఇచ్చిన గొప్ప సందేశం, స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రజలందరిలో ప్రేమ,కరుణ పెరిగి ఇతరుల పట్ల స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ పేదల పట్ల సేవాగుణం కలిగి వారికి అండగా నిలవాలన్నారు. అన్ని మతాలు మానవత్వంతో జీవించడమే నేర్పిస్తున్నాయని వాటిని సక్రమంగా ఆచరణలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, డి ఎ ఓ శ్రీనివాస్ శర్మ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ముండ్ల గిరి కాంతయ్య, చిలుక విద్యాసాగర్, హన్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ గరిక సత్యనారాయణకు సన్మానం

రామన్నపేట,డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి)

రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణను పట్టణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం నాడు ఉదయం సర్పంచ్ నివాసంలో కలిసి వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పల్లపు మల్లయ్య, గండికోట రాములు, గొలుసుల ప్రసాద్, దండుగుల సమ్మయ్య, పల్లపు సమ్మయ్య, దండుగుల రాములు, పల్లపు నరసింహ, పల్లపు రవి, శివరాత్రి సమ్మయ్య,శివరాత్రి కుమార్ ,పల్లపు సమ్మయ్య ,రాపోలు రాజశేఖర్, శివరాత్రి యాదగిరి,శివరాత్రి ఐలయ్య, రాపోలు ఉపేందర్, గుంజె నాగరాజు గండికోట ప్రతాప్ తదితరులు ఉన్నారు.



# ఫోటో గ్రాఫోటోగ్రాఫర్లు ప్రజా ప్రతినిధులు గా ఎన్నిక ఘనంగా సన్మానం



**హాలియా,డిసెంబర్24(ప్రజా జ్యోతి)**

ఉమ్మడి అనుముల మండలంలో ఫోటోగ్రాఫర్లుగా పని చేసిన పలువురు గడిచిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా గెలుపొందడంతో వారికి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సన్మానం చేపట్టింది. బుధవారం హాలియాలో ఉమ్మడి అనుముల మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులకు సన్మానం నిర్వహించారు. తిరుమలగిరి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ ఎన్నిక కావడంతో ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు ఆరుగురు వార్డు సభ్యులుగా గెలుపొందడంతో సన్మానించారు. కార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షుడు గుండెబోయిన నాగరాజు,ప్రధాన కార్యదర్శి కట్ల రామాంజి,ఎడవల్లి గురు,గడ్డమీది నాగార్జున,కూర విజయ్,సర్దార్ సైదులు,సందీప్ కుమార్,రఘు,మహేష్,విక్రం పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారికి, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవేరులకు పట్టు వస్త్రాలు, సారెను సమర్పించేందుకు శ్రీ పుండరీక భక్త సేవా సమాజం (భూదాన్ పోచంపల్లి) సభ్యులు ఈ నెల 22న సోమవారం ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం నుంచి మహిళా సేవకులు ఒడి బియ్యం, పసుపు%-%కుంకుమ, పసుపు కొమ్ముల దండలు, నిమ్మకాయ దండలు, పూలదండలు, పండ్లతో పాటు మంగళ హారతులు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. అనంతరం జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారెను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ దీప్తి రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వేంకట కృష్ణ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ పుండరీక భక్త సేవా సమాజం సేవకులందరికీ వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. సేవా సమాజం చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులోనూ అనేక దేవాలయాలకు ఇలాంటి సేవలు అందించేందుకు అమ్మవారి, స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పొట్టోల శ్యామ్ గౌడ్, సిద్దగోని శ్రీకాంత్,మేకల కుమార స్వామి,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

(ప్రజాజ్యోతి ) డిసెంబర్ 25:బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్నీ స్వామి అనారోగ్యం తో మృతి చెందారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ 5,000/-రూపాయలుసర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ 3,000/-రూపాయలు మేకల కుమారస్వామి-2,000/-రూపాయలు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి-50 %ఎస్త్రం%/- బియ్యంఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రక్తని కృష్ణ,అంబటి చంద్రయ్య, తోరుపునూరి రవి,రక్తని మల్లేష్, తిరుపెల్లి ఎల్లయ్య,సిద్దగోని యాదగిరి,న్యాలపట్ల జ్ఞానేశ్వర్,న్యాలపట్ల పాండు,కోర్నీ జంగుల్, కోర్నీ రమేష్,గోలనకొండ పూరీషోత్తం,కోర్నీ వెంకటేష్,కొమ్ము మధు,గోలనకొండ రాము,రక్తని సంజీవ,గోలనకొండ నవీన్, కోర్నీ



మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నటల నివారణ మందులు పంపిణీ చేసిన వెంకిర్యాల సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ



**బీబీనగర్, (ప్రజాజ్యోతి )డిసెంబర్ 25:**

మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని గొర్ల మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, పశు వైద్యాధికారి శిరీష అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవాలకు వచ్చే వ్యాధుల నివారణకు నట్టల నివారణ టీకాలు వేయించాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, వార్డు సభ్యులు నీల కంటి మౌనిక, పందుల కళ్యాణి,చిలుగు రాజు సంతోష, పొట్టినగారి అజయ్ కుమార్, ఎర్రోళ్ల ఉపేందర్, చెరుకు కృష్ణవేణి, గ్రామస్తులు బి,ఆర్,ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డబ్బికారు రాజేశ్వర్, బీబీనగర్ మండల్ మైనారిటీ కోశాధికారి షేక్ హుస్సేన్, మాదారం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షున్ని సన్మానించిన సర్పంచ్

నూతనకల్.. డిసెంబర్ 24 ప్రజా జ్యోతి :

సూర్యాపేట జిల్లా నూతన డిసిసి అధ్యక్షుడిగా నియమించబడిన గుడిపాటి నరసయ్యను బుధవారం మండల కేంద్రంలో తాళ్ల సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా గుడిపాటి నరసయ్య మాట్లాడుతూ నూతనంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నాగలక్ష్మి గణేష్ యాదవ్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు

# గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

పార్టీలకతీతంగా పనిచేస్తా
నన్ను ఆదరించిన గ్రామ ప్రజల కోసం శ్రమిస్తా
పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతా
స్వతంత్ర అభ్యర్థి నైనా కూడా నన్ను గెలిపించారు
నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు
పెద్ద గుమ్మడం సర్పంచ్ బొమ్ము వెంకటేష్ యాదవ్

దేవరకొండ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి) ఎవరెన్ని కుతంత్రాలు చేసినప్పటికీ గ్రామ ప్రజలు నా తోడై ఉండి మీ బిడ్డగా నన్ను గెలిపించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిచిన స్వసంత్ర అభ్యర్థి బొమ్ము వెంకటేష్ యాదవ్ ని ప్రజా జ్యోతి పలకరించగా ఇలా మాట్లాడారు...అత్యధిక మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా తోడై ఉంటానని అలాగే గ్రామ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అహర్నిశలు కష్టపడి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.

గ్రామంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు గ్రామ ప్రథమ పౌరునిగా గ్రామంలో ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాల్లో చేరుస్తూ అభివృద్ధి కోసం తోడ్పడతానని పేర్కొన్నారు. తిరుగులేని నాయకుడిగా నన్ను ఎన్నుకున్న ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తన వద్దకు తీసుకురావాలని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.



# 27న ఛలో కలెక్టరేట్

**చిట్యాల డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు ప్రభుత్వం విడుదల చేసిన జీ. ఓ 252 గందరగోళంగా ఉందని, దానిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా అధ్యక్షుడు గు%శీ%డగోని జయశంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి మూడా వేణు పేర్కొన్నారు. చిట్యాలలో బుధవారం వారు



మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు అంటూ రెండు రకాల కార్డులు ప్రవేశపెట్టి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం కలుగుతుందో స్పష్టత లేదన్నారు. కొత్త నిబంధనలతో 10 వేలకుపైగా అక్రిడిటేషన్ కార్డులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల, నియోజకవర్గ స్థాయిలో కార్డుల సంఖ్యను భారీగా తగ్గించడం వల్ల పార్ట్‌టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. కేబుల్ ఛానళ్లకు అక్రిడిటేషన్లు ఇవ్వకుండా తీసుకువచ్చిన నిబంధనల వెనుక ఉద్దేశ్యంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ జీవోను పునఃసమీక్షించి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు అందేలా సవరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27వ తేదీన నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధమని వారు హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

మండలంలోని జూలూరు బంధంకట్ట మధ్య మూల మలుపు వద్ద బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన బండారు భాస్కర్, చౌటుప్పల్‌కు చెందిన లచ్చురా నాయక్‌తో పాటు మరో వ్యక్తి బైక్‌పై జూలూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా, పోచంపల్లి నుంచి సిమెంట్ లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. భాస్కర్‌కు ఎడమ చేయి పూర్తిగా విరగగా, మిగిలిన ఇద్దరికి కాళ్లకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# గొర్రెలు, మేకలకు ఉచిత నట్టాల నివారణ ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ గంధం నాగయ్య



కొండమల్లేపల్లి, డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు%-%మేకల నట్టాల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కొండమల్లేపల్లి మండలంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గంధం నాగయ్య ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలకు నట్టాల నివారణ మందు తాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పదవి స్వీకరించిన తర్వాత చేపట్టిన మొదటి కార్యక్రమం ఇదే కావడం చాలా ఆనందంగా ఉంది. రైతులకు అన్ని విధాలుగా తోడుండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంబీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల ఎల్ఎస్ఏ, గోలమిత్ర భూత రాజు సైదులు, వార్డు మెంబర్ భూతరాజు లక్ష్మయ్యతో పాటు రైతులు కడారి యాదయ్య, చెట్టుపల్లి ఆకాష్, గడ్డం రాజు, వంగూరి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులు అందరూ ఈ ఉచిత నట్టాల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పశుసంపద ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు కోరారు.

# విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులు గాంజా వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తుమందుల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని




అన్ని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో గాంజా వంటి మత్తు పదార్థాలను విద్యార్థులు వినియోగించకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ఇందుకుగాను పోలీస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో షెడ్యూల్ ని రూపొందించి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆయా సొసైటీలకు సంబంధించిన విద్యా సంస్థల్లో మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, మండల వారీగా ఒక షెడ్యూల్ తయారుచేసి స్థానిక ఇన్స్పెక్టర్, ప్రధానోపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంబంధిత సంక్షేమ శాఖల రీజినల్ కో-ఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. నార్కెట్పల్లి సమీపంలో ఉన్న కామినేని ఆసుపత్రిలోని డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు



చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జనవరి 26 న పాఠశాల విద్యార్థులతో మత్తు పదార్థాల నివారణ పై ప్రత్యేకంగా రూపకం ప్రదర్శించే విధంగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అలాగే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, జిల్లాలో పాఠశాలల్లో మత్తు పదార్థాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో కళాజాత బృందాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. అలాగే ఆయా పాఠశాల్లో నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకునే విధంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, గిరిజన, సాంఘిక,బి సి సంక్షేమ శాఖల అధికారులు చత్రు నాయక్, శశికళ, సంధ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు.

# రాష్ట్ర, జిల్లా, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

## యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం మరియు సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయన్న మంత్రి

నల్గొండ డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి): "క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, తెలంగాణ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం మరియు సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయి. క్రిస్మస్ పండుగ సమాజంలో మానవత్వం మరియు పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ పవిత్ర పర్వదినాన ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకుంటూ......క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.



# వికలాంగుల దినోత్సవం సందర్బంగా సేవా రత్నా అవార్డు అందుకున్న కనబోయిన నాగరాజు



ప్రజాజ్యోతి డిసెంబర్ 25: ఈ రోజు రవీంద్ర భారతిలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగ తెలంగాణ సాంస్కృతిక శాఖ సారది చైర్మెన్ "వెన్నెల గద్దర్ మరియు తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని "వీరయ్య వర్మ , హాజరయ్యారు వికలాంగులకు వృద్దులకు వివిధ రంగాల వారికి చేస్తున్న సేవలను గుర్తించి కనకబోయిన నాగరాజు ముదిరాజ్ సేవారత్న అవార్డుతో సత్కరించడం జరిగింది, ఇంతటి గొప్ప వేదికను ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ , రాష్ట్ర కార్యదర్శి మెరుగు శివ క్రిష్ణ , అలాగే ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కాసం కిష్టయ్య , మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండ జగన్ , %ద్రీణా% అధ్యక్షులు నల్గొండ శ్రీను , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గొల్ల నాగరాజు , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరేష్, యాదాద్రి జిల్లా నాయకులు మీసాల శోభ సుధాకర్ , గౌని యాదగిరి , మహిళా నాయకురాలు గోధ యశోద అన్న మహేష్ పాల్గొన్నారు

### ఆడబిడ్డ పుడితే రూ.5వేలు ఇస్తా: సర్పంచ్ నారాయణ రెడ్డి

నాంపల్లి, డిసెంబర్, 24 (ప్రజాజ్యోతి):మండలంలోని నేమిళ్లగూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ఏరెడ్డ నారాయణరెడ్డి తన సొంత ఖర్చులతో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు తన పదవి కాలం ముగిసే ఐదేళ్ల వరకు రూ. 5000 ఇస్తానని ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు. ఆడబిడ్డ పుట్టిందని ఎవరు ఇబ్బంది పడకూడదని, మహాలక్ష్మి లాంటి కూతురు పుట్టిందని గర్వంగా చెప్పుకోవాలని అన్నారు. సృష్టికి మూలం ఆడబిడ్డ అని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని,వాటికి దూరంగా ఉండాలని సూచించారు.



### రుద్రవెల్లి మూసి బ్రిడ్జ్ ని త్వరగా పూర్తి చేయాలి:ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

(ప్రజాజ్యోతి డిసెంబర్ 25):బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి వద్ద మూసి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తిచేయాలని డిమాండ్.



# క్లెయిమ్ ఆస్తుల చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):బ్యాంకుల్లో నిల్వ ఉన్న వంశస్తుల క్లెయిమ్ ఆస్తుల చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలని డి ఎం లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట నాగ ప్రసాద్



అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మీ డబ్బు మీ హక్కు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎవరైనా తమ కుటుంబ సభ్యులు గతంలో క్లెయిమ్ చేయించుకొని నగదును తీసుకోలేని వారు వారి వారసులు బ్యాంకులకు వచ్చి వారసులం అనే ధ్రువీకరణ పత్రాలతో క్లైమ్ అయిన నగదును తీసుకోవచ్చని తెలిపారు ఈ నగదును తీసుకోవడానికి ఎలాంటి కాలపరిమితి లేదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకులో ఉన్న క్లైమ్ క్లియరెన్స్ కు అవకాశం కల్పిస్తుంది అన్నారు జిల్లాలో 32 కోట్లకు పైగా ఆస్తులు చెల్లింపులు ఉన్నాయని వివరించారు ఇప్పటివరకు 1.2 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించడం జరిగిందని అన్నారు అన్ని బ్యాంకుల సహకారంతో ఈ అవకాశాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ప్రతినిధి గోమతి, టి జి బి బ్యాంక్ మేనేజర్ ఆనంద్, వివిధ బ్యాంక్ అధికారులు నరేష్, శ్రావణ్ కుమార్,అలీముద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల కేసులను సత్వరమే పరిష్కరించేందుకు కృషి

సూర్యాపేట కలెక్టరేట్,డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన,సమర్థవంతంగా వినియోగదారుల కేసులు సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు హాజరై మాట్లాడారు.వినియోగదారుల చట్టం 1986లో ఏర్పడినదని ఈ చట్టం ద్వారా వినియోగదారుడు ఏదైనా వస్తువు



కొని మోసపోయినట్లయితే దానికి పరిహారం కోసం వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని అన్నారు.వినియోగదారులు మార్కెట్ లో కొనుగోలు చేయునప్పుడు కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఏది మంచో ఏది చెడో గ్రహించాలని,వ్యాపారులు తమ లాభార్జన కోసం తప్పుడు ప్రకటనలు, ఆఫర్లు ప్రకటిస్తారని,వాటిని చూసి అత్యాశకు పోయి వినియోగదారులు మోసపోవద్దని పేర్కొన్నారు.ప్రస్తుతం డిజిటల్, ఆన్ లైన్ నేరాలు పెరిగిపోయాయని,వాటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వినియోగదారులు మోసపోయినట్లయితే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి సత్వర న్యాయం పొందాల్సిందిగా అన్నారు.డిసిబిసి కమిషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారులు నేరుగా కేసును దాఖలు చేయవచ్చన్నారు.వినియోగదారులు నష్టపోయినపుడు వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం వినియోగదారులు నేరుగా ఫోరంలో కేసు ఫైల్ చేసినట్లైతే తప్పకుండా వినియోగదారునికి న్యాయం కల్పించి,నష్ట పరిహారం ఇప్పించగలనని అన్నారు.

# చేనేత కళను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

## - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేనేత మగ్గాలను స్వయంగా పరిశీలించి, చీరలను సందర్శించడం జరిగింది. చేనేత కార్మికుల సమస్యల సాధన కోసం



పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ముందు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, భూదాన్ పోచంపల్లి అంటే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, మన్నికైన, తేలికైన చేనేత చీరల కేంద్రంగా గుర్తింపు ఉందన్నారు. సుమారు 8,500కు పైగా మగ్గాలు ఉన్నాయని, తరిగిపోతున్న చేనేత కళను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. నిర్వహించాలని, చేనేత రుణమాఫీ అమలు చేయాలని, త్రిఫ్ట్ స్కీమ్‌ను యథాతథంగా కొనసాగిస్తూ అవసరమైతే పెంచాలే తప్ప తగ్గించవద్దని డిమాండ్ చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని చేనేత కార్మికులు రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లు అమలు కావాలని, సామాజిక తెలంగాణ సాధించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తాను కూడా పోరాడతానని కవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం పాలకవర్గం, చేనేత నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?

ప్రజలు నరకయాతన పడాల్సిందేనా!

## పదవులు అధికారం తప్ప ప్రజలను పట్టించుకోరా?

## మీ నిర్లక్ష్యంతో మా ప్రాణాలు గాల్లో ఉండాలా?

## దుమ్ము ధూళి తో నిరంతరం అనారోగ్యం పాలు

## డిండి హైవే రోడ్డు పనులు త్వరితగతంగా పూర్తి చేయాలి.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

దేవరకొండ, డిసెంబర్ 24(ప్రజా జ్యోతి ) దేవరకొండ మున్సిపాలిటీ లోని డిండి హైవే రోడ్ లో మీనాక్షి సెంటర్ నుండి మైనంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డు భవనాల శాఖ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయలేక పోవడం వల్ల అక్కడ నుంచి వెళ్లేటువంటి ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడుతుందని రోడ్డు భవనాల శాఖ దేవరకొండ జేఈ కి వినతి పత్రం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు పనులు ప్రారంభించి 8 నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా పూర్తి చేయక పోవడం వల్ల పట్టణంలో ప్రయాణికులు రాకపోకలలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , వన్ వే రోడ్డులోనే చాలా వాహనాలు పోవడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున రోడ్డు పనులు త్వరితగతంగా పూర్తిచేసి ప్రయాణికులకు ఆసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. రోడ్డు ఇరువైపులా వ్యాపారం చేసుకునేవారు నిరంతరం దుమ్ము ధూళితో షాపులు మొత్తం నిండిపోయి గాలి పీల్చడం వల్ల అనారోగ్యం పాలవుతున్నామని అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మీ నిర్లక్ష్యం కారణంతో ప్రాణాలు పోతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు చేయవలసిందిగా ప్రజల తరపున కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పున్నం వెంకటేష్, పెరికేటి శ్రీనివాసచారి, ఎండి ఖాదర్ బాబా, మకాం చంద్రమౌళి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# హద్దు దాటితే తాటతీస్తాం

## న్యూ ఇయర్ వేడుకల్లో అల్లర్లు సహించం: కోదాడ పట్టణ సీఐ శివశంకర్



**కోదాడ టౌన్, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

నూతన సంవత్సర వేడుకల పేరుతో అల్లర్లు, చట్టవ్యతిరేక చర్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ బుధవారం హెచ్చరించారు. హద్దులు దాటితే తాటతీస్తామని ఆయన స్పష్టం చేశారు.డిసెంబర్ 31 రాత్రి నుంచి పట్టణంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు, విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయడం, అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, రహదారులపై గుంపులు గుంపులుగా చేరడం వంటి చర్యలను సహించబోమన్నారు. ఇలాంటి ఘటనల్లో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఏ చర్యనైనా ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి సిఫారసులు పనిచేయవని సీఐ స్పష్టం చేశారు.నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, పోలీసు ఆదేశాలకు సహకరించాలని ప్రజలకు ఆయన కఠిన హెచ్చరిక జారీ చేశారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

## శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం

## నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవుతోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌ఫెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధ భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను.

# ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తాం

## పోలీసు ప్రజా భరోసా కొనసాగిస్తాం

## జిల్లా వ్యాప్తంగా 12 శాతం తగ్గిన నేరాలు

## మహిళా సంబంధ నేరాలు 14 శాతం తగ్గాయి

## జిల్లా పోలీస్ వార్షిక నివేదికను వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ 2025 సంవత్సరపు వార్షిక నివేదికను జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు పోలీస్ సేవ మరింత చేరువ చేశామన్నారు. సాంఘిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, చట్టాల అమలు, మహిళల భద్రత, వేధింపుల నిర్మూలన, రోడ్డు భద్రత, సత్ప్రవర్తన పట్ల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా




అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.దీని ద్వారా 320 గ్రామాల్లోను, ఎస్సి, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన 60 విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని,తద్వారా జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు.జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025లో మొత్తంగా 12 శాతం నేరాలు తగ్గాయని,ఇందులో ముఖ్యంగా



తీవ్రమైన నేరాలు 42.8 శాతం తగ్గాయని, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, 32.8 శాతం దొంగతనాలు తగ్గాయని తెలిపారు.నేరాలను తగ్గించడంలో జిల్లా పోలీసు శాఖ ప్రగతి సాధించిందని తెలిపారు.ప్రజలకు భద్రత కల్పించడం రక్షణ కల్పించడంలో జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం రాత్రింబవళ్లు కృషి చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లకు ప్రజలకు పోలీస్ శాఖ ప్రతిష్ట భద్రత కల్పించిందన్నారు. ఎన్నికల సందర్భంగా లక్ష ఇరవై వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 144 కేసుల్లో 10 లక్షల 53 వేల విలువైన 1740 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 429 కేసుల్లో 1488 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.పోలీసు సేవలను ప్రజలకు మరింత దగ్గరగా చేయడం ద్వారా పోలీస్ స్టేషన్ లకు ఫిర్యాదుల సంఖ్య బాగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో 10947 ఫిర్యాదులు రాగా ఈ సంవత్సరం 82 శాతం ఫిర్యాదుల సంఖ్య పెరిగి పోలీస్ స్టేషన్ల నందు 19925 అందాయన్నారు. పోలీసు ప్రజా భరోసా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం వల్ల ప్రజల్లో భయం పోయి పోలీసులపై నమ్మకం పెరిగి నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు.డయల్ 100కు 2024 సంవత్సరంలో 34278 ఫిర్యాదులు రాగా 2025 సంవత్సరంలో 32242 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రతి ఫిర్యాదుపై సగటున 6.6 నిమిషాల్లో పోలీస్ సేవలను అందించామన్నారు. పోలీసు దర్యాప్తులో నైపుణ్యం పెరగడం, భద్రత కల్పించడం, తనిఖీలు, నిరంతర పెట్రోలింగ్ వల్ల జిల్లాలో తీవ్రమైన నేరాలు 42.8శాతం తగ్గాయని,2024లో 161 తీవ్రమైన నేరాలు నమోదు అవ్వగా 2025 సంవత్సరంలో 92 కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు.ఇందులో ముఖ్యంగా అత్యాచారాల విషయంలో 2024లో 84 కేసులు నమోదవగా 2025 సంవత్సరంలో వీటి సంఖ్య 46 శాతం తగ్గిందన్నారు. 45 కేసులు నమోదయ్యాయని,తీవ్రమైన దొంగతనాలు 2025 సంవత్సరంలో 56శాతం తగ్గాయని, వంచన కేసులు పూర్తిగా నిర్మూలించామన్నారు. దేకాయిటీ, రాబరీలను సగం మేర తగ్గించామన్నారు. ముందస్తుగా నేరాలు నివారించడంలో భాగంగా గత సంవత్సరం 344 కేసుల్లో 1880 మందిని బైండవర్ చేయగా, 2025 సంవత్సరంలో 4562 బైండోవర్ చేసామన్నారు. ఈ సంవత్సరం ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 1104 మొబైల్స్ లలో 111 శాతం 1234 మొబైల్స్ స్వాధీనం చేసుకుని బాధితులకు అందించామని చెప్పారు.సైబర్ మోసాలకు సంబంధించి ఈ సంవత్సరం 207 కేసుల్లో 10 కోట్ల రూపాయలు మోసానికి గురవగా 1 కోటి 8 లక్షలు రికవరీ చేసి బాధితుల ఖాతాలో జమ చేయించామన్నారు. గంజాయి అక్రమ రవాణాను నిరోధిస్తూ ఈ సంవత్సరం 36 కేసులు నమోదు చేసి 230 కేజీల గంజాయి స్వాధీనం చేసి 99 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని అక్రమ మార్గంలో అమ్మేవారిని గుర్తించి 50 కేసులు నమోదు చేసి 616 క్వింటాల బియ్యము స్వాధీనం చేసుకొని 94 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా నిర్మూలిస్తూ ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేస్తూ ఈ సంవత్సరం అక్రమ రవాణాకు సంభందించి 426 కేసులు నమోదు చేసి 500 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుత సమాజంలో అత్యంత దురలవాటైన పేకాటపై పోలీసు ఉక్కు పాదం మోపి 87 కేసులు నమోదు చేసి 565 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. దీనిలో 9.8 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, సిఐలు వెంకటయ్య, నాగేశ్వరరావు రాజశేఖర్, చరమంద రాజు, శివశంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.